RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 53 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి శనివారం 04-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00



**విశాఖపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :**


విశాఖపట్నం. జిల్లా పర్యటనలో భాగంగా ఢిల్లీ నుంచి విశాఖపట్నం చేరుకున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఐ.ఎన్.ఎస్. డేగా వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, కోస్ట్ గార్డ్, నేవీ అధికారులు, ఎమ్మెల్యేలు గణబాబు, విష్ణుకుమార్ రాజు, ఇన్చార్జి ఆర్డీవో శేషశైలజ తదితరులు





## అమరావతిని నాశనం చేయాలని చూస్తే శాసనం చేశాం

### సీఎం చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ప్రజా విజయమని.. ఇది ప్రజా రాజధానికి దక్కిన గౌరవమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ బిల్లుకు వైకాపా మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయని చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు మద్దతిచ్చిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు చెప్పారు.

వైకాపా నేతలు రాష్ట్రానికి ద్రోహం చేశారు దేశంలోని అన్ని పార్టీలది ఒక దారైతే వైకాపాది మరో దారి. ఆ పార్టీ నేతలు ప్రజల చేత ఓట్లు వేయించుకుని రాష్ట్రానికి ద్రోహం చేశారు. రాష్ట్రం నాశనమైపోయినా ఫర్వా లేదని వైకాపా ముందుకెళ్లింది. అమరావతిని నాశనం చేయాలని చూస్తే మేం శాసనం చేశాం. విభజన జరిగినప్పుడు రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నా. తెలుగుజాతి కోసం సైబరాబాద్, హైటెక్‌సిటీ నిర్మించాను. రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసి విభజన చేయాలని కోరాం. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించారు.

అభివృద్ధి వికేంద్రీకరణ తెదేపా సిద్ధాంతంవిభజన తర్వాత పరిపాలన చేసేందుకు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితి. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయమే నా క్యాంపు కార్యాలయం అయింది. బస్సులోనే బస చేసేవాడిని. విజయవాడ-గుంటూరు మధ్య రాజధానికి అనుకూలమని 46 శాతం ప్రజలు చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ తెదేపా సిద్ధాంతం. రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని సంకల్పించాం. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఏర్పాటు చేశాం. నాకున్న అనుభవంతో తెలంగాణలోని 7 మండలాలను విలీనం చేయించా. పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పా. తెలంగాణకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు. తెలుగు ప్రజల కోసం హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. తెలం గాణ ప్రజల గౌరవాన్ని పోగొట్టుకునే పని ఎప్పుడూ చేయను" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## అప్పుడు వారు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు

### సివిల్‌కోడ్‌పై అమిత్‌షా



**ఢిల్లీ, ఏప్రిల్ 03 :** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాజపా అగ్ర నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. గోల్‌పాడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కీలక వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసు కోకుండా ఉమ్మడి పౌరస్మృతి ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందన్నారు. "ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అస్సాం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మోదీ నాయ కత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారు" అని పేర్కొ న్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా ఇటీవల మేఘాలయలో తలెత్తిన ఉద్రిక్తతలను ప్రస్తావించారు. చొరబాటు దారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకు బడిని సంపాదించడానికి ప్రయత్నిం చారని, ఇది ఉద్రిక్తతలకు దారి తీసిం దని ఆయన ఆరోపించారు. తాము అధికారం లోకి వస్తే.. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. "అస్సాంలో మాకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వండి. రాష్ట్రానికి చొరబాటు దారుల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. అస్సాంలో యూసీసీని అమలు చేస్తాం. దాంతో చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసు కోలేరు" అని వెల్లడించారు.

## శత్రువుకు చిక్కని 'తారాగిరి'..

### నేవీలోకి మరో యుద్ధనౌక




**విశాఖపట్నం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత విని యోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారి శ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయి నట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించ కుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

## తమిళనాడు ఎన్నికలు..

### 27 మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



**చెన్నై, ఏప్రిల్ 03 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మొత్తం 27 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) పార్టీ శుక్రవారంనాడు విడుదల చేసింది. డీఎంకే కూటమిలో భాగంగా కాంగ్రెస్ మరోసారి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. శ్రీపెరుంబుదూరు నుంచి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై మరోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన శ్రీపెరుంబుదూరు నుంచి పోటీ చేసి ఏఐఏడీఎంకే అభ్యర్థి కె.పళనిపై 11,000 అదిక్యంతో గెలు పొందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పొన్నేరి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ మరోసారి పొన్నేరి నుంచి పోటీ చేస్తున్నారు. కృష్ణగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి డాక్టర్ ఎ చెల్లకుమార్ పోటీలో ఉండగా, వేలచ్చేరి నుంచి జేఎంహెచ్ ఆసాన్ మౌలానా, షోలింగూర్ నుంచి ఏఎం ముని రత్నం, ఉతంగారై అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్ కుప్పుస్వామి పోటీ చేస్తున్నారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మార్చి 30న ప్రారంభమైంది. ఏప్రిల్ 6వ తేదీతో నామినేషన్ల సమ ర్పణ గడువు ముగియనుంది. ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగ నుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03 :** రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చిం చరేమో. కానీ, ప్రజా సమస్య లను ఎత్తి చూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్ పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ తరువాయి 2లో..

## రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యం

- బిల్లు ఆమోదంతో రాజధానికి తొలగిన చిక్కులు - మంత్రి నారా లోకేష్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03 :** రెండేళ్లలో రాజధాని అమరావతి ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ బిల్లుల ఆమోదంతో రాజధానికి చిక్కులన్నీ తొలగి పోయాయని ఆయన వ్యాఖ్యానించారు. అమరావతికి చట్టబద్ధత వచ్చిందన్నారు. తరువాయి 2లో..

## మారిన వాతావరణం

### - రాష్ట్రంలో వానలు


వార్త.. 2 లో



## మానసిక పరిస్థితిని జగన్ పరిశీలించుకోవాలి

### గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్ :** మాజీ సీఎం జగన్ తన మానసిక పరిస్థితిని ఓసారి పరిశీలించుకోవాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు సూచించారు. గతంలో విశాఖ రాజధాని అన్నారని.. ఇప్పుడు మావిగన్ అంటున్నారని ఎద్దేవా చేశారు. విశాఖపట్నంలో మీడియాతో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. "ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ బస్సు ఎందుకని జగన్ అన్నారు. ఇప్పుడేమో భోగాపురం ఎయిర్‌పోర్టును తానే తెచ్చానంటున్నారు. తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

దీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చడ్డా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చడ్డాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియ మించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలా పాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్య క్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.రాఘవ్ చడ్డా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపి స్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వ కూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

## రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యం

కంప్యూటింగ్, డేటా సెంటర్ ప్రాజెక్టులు, విద్య, ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చెప్పారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచస్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ మిగిలిందన్నారు. రాజధానిగా అమరా వతిని సిఎం చంద్రబాబు నాయుడు 2014లో ఎంపిక చేశారని, జగన్ సహా ఆనాడు అందరూ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. రాజధాని మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసిపిని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చ డంతో రైతులు వేదనకు గురయ్యారని విమ ర్శించారు. రైతులకు సంకెళ్లు వేశారని, అక్రమ కేసులు పెట్టి వేధించారని అన్నారు. గర్భిణిని కడుపులో తన్నారని, మహిళలను వేధించారని పేర్కొన్నారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని, రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారు. రాజధానిపై వైసిపి మూడు ముక్కలాట ఆడిందని, వైసిపి మూడు రాజధానులను ఏపి ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి వైసిపి మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## మారిన వాతావరణం

### - రాష్ట్రంలో వానలు



**అమరావతి, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే మూడు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతా రామరాజు, పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండ నుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## మాజీ సీఎం జగన్ పై విమర్శలు చేసే స్థాయి ఉందా..



**భీమునిపట్నం ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** వభీమునిపట్నం ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ న్యూస్ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన విమర్శలు రాజకీయ అవివేకానికి ప్రతీకలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి అనేక ప్రజాహిత కార్యక్రమాలు అమలు చేసిన నాయకుడిపై అవాస్తవ విమర్శలు చేయడం దురాశయ రాజకీయానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను సాకారం చేయడానికి తన పాలనలో అహర్నిశలు శ్రమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం సమంజసం కాదని హరికిరణ్ రెడ్డి అన్నారు. ప్రజా సేవలో అపారమైన విశ్వాసం సంపాదించిన నాయకత్వాన్ని అపహాస్యం చేయాలని చేసే ప్రయత్నాలు ప్రజల ముందు నిలవవని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజకీయ ప్రయోజనాల కోసం అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హరికిరణ్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి విమర్శలతో రాజకీయ ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయాల్లో విమర్శలు సహ జమే అయినప్పటికీ అవి నిజాంశాలపై ఆధార పడాలని,వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం అసహ్యకరమని హరికిరణ్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై చేసిన అసత్య విమర్శలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వసించబోరని స్పష్టం చేశారు.

ప్రజల మనసుల్లో నిలిచిన నాయకత్వాన్ని అపహాస్యం చేయాలని చేసే యత్నాలను వైసీపీ తీవ్రంగా ఖండిస్తుందని, బింగి హరికిరణ్ రెడ్డి ఫైర్ అన్నారు.

## అమరావతి ఏకైక రాజధాని గా చట్టబద్ధతపై సీఎం నారా చంద్రబాబును అభినందించిన

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా మరియు తదితరులు



**అమరావతి, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడుని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు ఘనంగా స్వాగతం పలికి, అమరావతిని ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా స్థిరపరచడంపై హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేణులు "జై అమరావతి" నినాదాలతో కార్యాలయం మార్మోగింది. ఈ సందర్భంగా నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జి శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, ఐదుకోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రజలంతా ఈ నిర్ణయాన్ని పండుగలా జరుపుకుంటున్నారని పల్లా గారు తెలిపారు. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగిస్తూ అమరావతికి చట్టబద్ధత లభించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇది ప్రజల ఆనందానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అపార అనుభవం, అభివృద్ధి పట్ల అంకితభావం వల్లే అమరావతి నేడు శాశ్వత రాజధానిగా స్థిరపడిందని పల్లా గారు కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ రాజధాని అంశంపై వెనుకడుగు వేయకుండా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా నిరంతరం కృషి చేసిన నాయకత్వం చంద్రబాబు గారిదేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం తరతరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా ఈ రోజు సాధ్యమైందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

గత వైసీపీ పాలనలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని పల్లా గారు తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే విధంగా తీసుకున్న ఆ నిర్ణయాలు ప్రజల్లో అయోమయం సృష్టించాయని పేర్కొన్నారు. ఇప్పుడు అమరావతిని ఏకైక రాజధానిగా స్పష్టత రావడంతో అన్ని అనుమానాలకు తెరపడిందన్నారు. అమరావతి నిర్మాణంపై ఇంకా గందరగోళ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేయడం సరైంది కాదని పల్లా గారు హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.

అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ విశాఖపట్నం డివిజన్....

## రైల్వే కార్మిసంఘ సీనియర్ మాజీ నాయకులు చలసాని గాంధీ



**విశాఖపట్నం, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** పలాస--సోంపేట--ఇచ్చాపురం రైల్వే సెక్షన్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్ పరిధిలోకి మార్చడం ఎంతో ఆహ్వానించదగిన నిర్ణయం అని డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ, విశాఖపట్నం డివిజన్ సభ్యులు మరియు రైల్వే కార్మిక సంఘం సీనియర్ మాజీ నాయకులు చలసాని గాంధీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ డిమాండ్ కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు గారి సమయం నుంచి వుందని, ప్రస్తుతం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు మరియు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ గారి కృషితో ఇది సాకారం కావడం సంతోషకరమని తెలిపారు. ఈ విజయానికి రైల్వే కార్మికులు మరియు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి కూడా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కేకే లైన్‌లోని అరకు సెక్షన్‌ను రాయగడ డివిజన్‌లో చేర్చే ప్రతిపాదనపై పునఃపరిశీలన చేయాలని, ఆ సెక్షన్‌ను విశాఖపట్నం డివిజన్‌లోనే కొనసాగించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు మరియు ఎంపీ శ్రీ భరత్ గారు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. ఈ విషయంపై వారి విజ్ఞప్తులను రైల్వే మంత్రి సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు అవసరమైన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఆపరేషనల్ కార్యక్రమాలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆ గెజిట్‌లో అరకు సెక్షన్‌ను కూడా విశాఖపట్నం డివిజన్ పరిధిలో కొనసాగించేలా చూడాలని కోరారు.ఈ నిర్ణయం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతానికి భవిష్యత్తులో అనేక ప్రయోజనాలు కలుగుతాయని,

కొత్త రైళ్లు, కొత్త రైల్వే లైన్లు, మెరుగైన ప్రయాణ సదుపాయాలు అభివృద్ధి చెందేందుకు ఇది దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

--- చలసాని గాంధీ,

డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (ఢ=ఖజజసభ్యులు)విశాఖపట్నం డివిజన్....రైల్వే కార్మిక సంఘం సీనియర్ మాజీ నాయకులు.

## నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

### రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు

### వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల



**కాకినాడ, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..

## తవణంపల్లి మండలంలో దారుణ ఘటన


### యువకుడిని హత్యచేసి చెరువుల పడేసిన దుండగులు

**చిత్తూరు, ఏప్రిల్ 03 :** చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. లవకుమార్ గత కొంత కాలంగా అమర్ రాజా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

### వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం

### మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 03 :** బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గొర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు.


రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటా బయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్దాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్దాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధ్రాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్దాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా– ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

## రామాలయంలో మంచినీటి కొళాయి ప్రారంభించిన డాక్టర్ కందుల



**విశాఖపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** ఆధ్యాత్మిక చింతనతోనే భక్తి భావం వెల్లువిరుస్తుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. 31 వ వార్డు కృష్ణ గార్డెన్ రామాలయంలో ఆయన మంచినీటి కొళాయిని ప్రారంభించారు. ఇక్కడ రామాలయంలో మొత్తం మూడు గుడుల సందర్శన కోసం పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల కోసం ఇక్కడ మంచినీటి కొళాయిని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ ఆలయాలకు భక్తులు వచ్చి దర్శనం చేసుకుని వెళుతూ ఉంటారని పేర్కొన్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఇక్కడ కొళాయి ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరిలో నేడు భక్తి భావం పెరుగుతుందని చెప్పారు. మానసిక ప్రశాంతతకు, ఆధ్యాత్మిక భావనలకు నెలవైన హిందూ దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు అప్పారావు, అధ్యక్షులు సునీల్, కార్యదర్శి కర్రి గణేష్, కోశాధికారి ఓ.దామోదర్, ఇందిరా, ప్రియాంక, లక్ష్మి, కే.కృష్ణ, సిపిఐ బుజ్జి, బిజెపి నాయకులు వీరభద్రరావు, హేమ, శ్రీదేవి, కే.రమణమ్మ పాల్గొన్నారు.



**విశాఖపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** విట్ ఏపీ యూనివర్సిటీ ఫిడే రేటింగ్ సెలక్షన్స్ టోర్నమెంట్ శుక్రవారం వాసవి కళ్యాణ మండపం టౌన్ కొత్త రోడ్ లో జరిగింది ఇందులో సెలెక్ట్ అయిన క్రీడాకారులందరికి జూన్ 1 నుంచి 8 జరగబోయే విట్ ఏపీ యూనివర్సిటీ పీడరేటింగ్ ఓపెన్ అండ్ బిలో 1800 రేటింగ్ టోర్నమెంట్ 30 లక్షలు క్యాష్ ప్రైస్ జరగబోయే టోర్నమెంట్ కి ఈ క్రీడాకారులు వివిధ కేటగిరీల్లో ఫ్రీ ఎంట్రీ సాధించి ఆ టోర్నమెంట్ లో పాల్గొంటారు గెలిచిన క్రీడా కారులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి అతిథులుగా బోగవల్లి ప్రభాకర్ ఇండో అమెరికన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ ఏ సురేష్ ప్రెసిడెంట్ ఆంధ్ర చెస్ అసోసియేషన్ కె వి వి శర్మ చైర్మన్ ఆంధ్ర చెస్ అసోసియేషన్ఫణి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంధ్ర చెస్ అసోసియేషన్, త్రినాథ్ టోర్నమెంట్ డైరెక్టర్ ఏవీఎస్ విజయ్ కుమార్ వి శ్రీకాంత్, శ్రీ ఉమామహేశ్వరరావుఎం వి ఎస్ ప్రసాద్ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ రావు సెక్రెటరీ ఆల్ విశాఖ అసోసియేషన్

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్స్ కు పెండింగ్ నిధులు విడుదల హర్షనీయం



**విశాఖపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లింపులపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో భాగంగా రూ.7358 కోట్ల పెండింగ్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.ఎం.బి బుచ్చిరాజు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి కూర్మారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్ అహ్మద్ లు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. ఈ నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉద్యోగులు పెన్షనర్స్ కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలుగుతుందన్నారు నిధుల లభ్యతను బట్టి అన్ని రకాల పెండింగ్ బిల్లులను దశలవారీగా చెల్లించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయడం సానుకూల పరిణామమని ముఖ్యంగా ఉద్యోగులు పెన్షనర్స్ కు సంబంధించిన బకాయిలను ప్రాధాన్యతతో చెల్లించాలన్న ఆదేశాలు ఊరట కలిగించాయన్నారు. అదే విధంగా అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించడం ప్రశంస నీయమని ఈ సందర్భంగా పెన్ష నర్స్ తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు. అలాగే ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన విధంగా పెన్షనర్స్ డైరెక్టర్ను కూడా త్వరలోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 3వ వార్డులో సామాజిక భవనాలు నిర్మించాలని

### భీమిలి ఎమ్మెల్యే గంటాకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



**భీమునిపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** భీమిలి జోన్ 3వ డివిజన్లో పెండింగ్ లో ఉన్న సామాజిక భవనాలు, కళ్యాణ మండపాలు నిర్మించాలని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం ద్వారా టి డి పి రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజక వర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.విశాఖ ఎంవిపిలో ఉన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో గంటా నూకరాజు మర్యాదపూర్వకంగా కలసి భీమిలి జోన్ 3వ డివిజన్లో ఉన్న పలు సమ స్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా మంగళవీధి, ఎన్టీఆర్ కోలనీ, నేరళ్లవలస కోలనీ, అప్పికొండ వీధిలో నూతనంగా సామాజిక భవనాలు నిర్మించాలని కోరారు. బోయవీధి, తోటవీధి, కృష్ణా కోలనీ, రెల్లివీధి, గొల్లలపాలెంలో ప్రస్తుతం ఉన్న సామాజిక భవనాలపై మరొక అంతస్తు నిర్మించినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.. శిది లావస్థలో ఉన్న మహాత్మాగాంధీ కళ్యాణ మండపాన్ని పూర్తిగా పడగొట్టి నూతనంగా నిర్మించాలని కోరారు. గొల్లలపాలెంలో కొండపై నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం యొక్క పనులు మధ్యలో ఆగిపోయాయని త్వరతగతిన నిర్మిం చడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయా లని కోరారు. అదేవిదంగా ఇండోర్ స్టేడి యంలో క్రీడాకారులకు కావలసిన పరికరాలను సమకూర్చవలసినదిగా కోరారు.

## మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : సమాఖ్య



**విశాఖపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నడుకుదిటి అర్జున, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు. డాబాగార్డెన్స్, వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గంలో గల 14 ఉప కులాలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా కులాల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో అక్రమంగా చేపల వేట చేస్తూ మత్స్య సంపదను అక్రమంగా దోచుకు వెళ్తూ, రాష్ట్ర మత్స్యకారులపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితులలో మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణరావు, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లారని తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్ర సముద్ర జలాల్లో రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు మాత్రమే చేపల వేట చేసుకోవాలని నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల మత్స్యకారుల చేపల వేటను ఆపాలని ఉద్దేశంతో గస్తీ బోట్లను మంజూరు చేసి నిరంతరం సముద్రంలో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మత్స్యకారుల నాయకులకు సమాఖ్య తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు అర్జున, ముత్యాలు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో అధిక సంఖ్యలో ఉన్న వాడ బలిజ కులానికి చెందిన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ పార్లమెంట్ స్థానాలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి నామినేటెడ్ పదవులు ఇవ్వలేదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వాడబలిజ అభివృద్ధి, సంక్షేమ కార్పోరేషన్, శాసన మండలి ఎన్నికలలో వాడబలిజ మత్స్యకారులకు అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే నెయ్యిల, జాలరి, పట్టపు, కులాలకు కూడా ప్రత్యేక కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. సమావేశంలో 14 ఉప కులాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 346 వర్ధంతి కార్యక్రమం




**భీమునిపట్నం ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** శ్రీహరిపురం మార్కెట్ జై భీమ్ షాపు వద్ద చత్రపతి శివాజీ 346 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ బిజెపి నాయకులు ఇండస్ట్రియా శ్రామిక శక్తి యూనియన్ అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు విశాఖ జిల్లా కాపు తెలగ అధ్యక్షులు పెద్ది రెడ్ల నానాజీ పాల్గొని చత్రపతి శివాజీ ఫోటోకి దండేసి నివాళులర్పించారు అదేవిధంగా నానాజీ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఈ ప్రపంచానికి గొప్ప వ్యక్తిని హిందూ మతాన్ని తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన చేసిన యుద్ధంలో ఓడిపోకుండా గెలిచారని అదే విధంగా కామాక్షి అమ్మవారు శివాజీ చేతికి కత్తికి యుద్ధాన్ని పంపిన ఘనత చత్రపతి శివాజీ మహనీయులని ఇలాంటి వర్ధంతిలో ప్రతి ఒక్క జరపాలని అని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీహరిపురం మండల్ బిజెపి అధ్యక్షులు తెప్పల సతీష్ పలమరశెట్టి ఈశ్వరరావు అదే విధంగా జై భీమ్ షాప్ యజమాని కనకారావు రమణ మనోహర్ మనీ కనక మేఘనందు పవన్ కనక సాయి అప్పారావు రాజు ఈశ్వరరావు పాల్గొన్నారు

## విఆర్‌ఎలకు పేస్కేలు అమలు చేయాలి



**విజయనగరం, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించి తెలంగాణ వలే పే స్కేలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం అశోక్ బంగ్లాలో స్థానిక ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మికి విఆర్‌ఎల సంఘం నాయకులు వినతి అందజేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.గురుమూర్తి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎ. జగన్మోహన్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుండి విఆర్‌ఎల వ్యవస్థ ఉందని, దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జనన, మరణ ధ్రువీకరణ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుత ధరల్లో నెలకు పదివేల వేతనంతో జీవనం సాగించడం కష్టంగా ఉందని, తెలంగాణ వలే పే స్కేల్ అమలు చేయాలని, నామినీ విఆర్ ఎలను రెగ్యులర్ విఆర్‌ఎలుగా గుర్తిం చాలని, అర్హత ఉన్నవారికి 4వ తరగతి ఉద్యోగులుగా ప్రమోషన్లు ఇవ్వాలని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు.

# ‘ఈ’ మూడు పదార్థాలతో ఇంట్లో తయారుచేసిన పానీయం మధుమేహాన్ని నివారిస్తుంది!





మనుషులుగా మనం రకరకాల రోగాల బారిన పడతామనే భయం ఎప్పుడూ ఉంటుంది కదా? మనం ఆలోచించడం నేర్చుకున్న రోజు నుండి, మనలో వ్యాధి మరియు మరణ భయం పెరగడం ప్రారంభమవుతుంది.

ఎందుకంటే మనుషులందరికీ వీటికి భయం కలగడం సహజం. ఎందుకంటే మనం సజీవ ప్రవృత్తితో నిర్మించబడ్డాము. గత రెండేళ్లుగా కరోనా వ్యాప్తి చెందుతున్న ప్రజల మానసిక స్థితి ఇలాగే ఉంది. మన చుట్టుపక్కల ప్రజలు రకరకాల వ్యాధులతో బాధపడుతూ ఉండడం చూస్తుంటాం. కరోనా వ్యాప్తిలో మనం మన ఆరోగ్యంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. కొన్ని వ్యాధులతో చనిపోవడం కూడా మనం చూస్తుంటాం. కాబట్టి, ఏ వ్యాధులు ఇతరులకన్నా ప్రమాదకరమైనవి అనే దాని గురించి మనకు ఒక ఆలోచన వస్తుంది మరియు వాటిలో కొన్ని గుండె జబ్బులు, క్యాన్సర్, ఎయిడ్స్ మరియు మధుమేహం వంటి ప్రధాన వ్యాధులు. ఈ వ్యాసంలో, ఇంట్లో తయారుచేసిన పానీయం సహజంగా మధుమేహం లక్షణాలను ఎలా తగ్గిస్తుంది? ఎలా చికిత్స చేయాలో తెలుసుకోండి.

**మధుమేహం :** మనకు ఇప్పటికే తెలిసినట్లుగా, మధుమేహం అనేది జీవక్రియ రుగ్మత. ఇందులో శరీరంలో ఉత్పత్తి అయ్యే ఇన్సులిన్ హార్మోన్ హెచ్చుతగ్గుల వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం యొక్క లక్షణాలు అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన చేయాలనే కోరిక మరియు నెమ్మదిగా గాయం మానడం. అలాగే, తక్కువ రోగనిరోధక శక్తి, బరువు హెచ్చుతగ్గులు, అలసట మరియు మొదలైనవి.

డ్రగ్స్: మధుమేహానికి ప్రస్తుతం శాశ్వత నివారణ లేదు. కానీ దాని లక్షణాలను సాధారణ మందులు, ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామం సహాయంతో చికిత్స చేయవచ్చు మరియు నిర్వహించవచ్చు. రోగులు వారి జీవితాంతం ప్రతిరోజూ మందులు తీసుకోవలసి ఉంటుంది. తరచుగా మరణానికి దారి తీస్తుంది. అందుకే మధుమేహం దీర్ఘకాలిక వ్యాధి అని అంటారు.

**దుష్ప్రభావాలు:** : బలమైన రసాయనాలతో తయారైన మందులను రోజూ తీసుకుంటే రోగాల లక్షణాలను తగ్గించవచ్చు కానీ దీర్ఘకాలంలో మన ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మనకు తెలుసు. కొన్ని దుష్ప్రభావాలకు కారణం కావచ్చు. అందువల్ల, మీ వైద్యునితో మాట్లాడిన తర్వాత, మీరు సహజంగా లక్షణాలను నియంత్రించడానికి మరియు మందుల మోతాదును తగ్గించడానికి మీరు చేయగలిగినదంతా చేయాలి.

**సహజ నివారణలు:** మన వంటశాలలు మరియు తోటలలో అనేక సహజ పదార్థాలు ఉన్నాయి. అద్భుతమైన ఔషధ గుణాలతో నిండి ఉన్నాయి.ఇవి అనేక వ్యాధులను నివారించడమే కాకుండా చికిత్స కూడా చేస్తాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. సహజ నివారణలు చిన్న తలనొప్పి నుండి క్యాన్సర్ మరియు మధుమేహం వంటి పెద్ద అనారోగ్యాల వరకు వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయగలవు. కాబట్టి, డయాబెటిస్ లక్షణాలను తగ్గించే సహజమైన, ఇంట్లో తయారుచేసిన పానీయం ఇక్కడ ఉంది.

సహజ నివారణల శక్తి: మనలో చాలా మంది ఆయుర్వేదం, ఒక పురాతన వైద్య రూపం గురించి విన్నారు, ఇది భారతదేశంలో ఉద్భవించింది మరియు అనేక వ్యాధుల నివారణ మరియు చికిత్స కోసం శక్తివంతమైన మందులను తయారు చేయడానికి సహజ పదార్ధాలను ఉపయోగిస్తుంది. ఆధునిక వైద్యం కంటే సహజ నివారణల యొక్క గొప్ప ప్రయోజనాల్లో ఒకటి దుష్ప్రభావాలు లేకపోవడం. ఎందుకంటే వాటిలోకి ఎలాంటి రసాయనాలు ఇంజెక్ట్ చేయబడవు. అందువల్ల, మీరు దుష్ప్రభావాలకు భయపడకుండా చాలా కాలం పాటు సహజ నివారణలను ఉపయోగించవచ్చు.

### డయాబెటిస్ లక్షణాలను నయం చేసే సహజ పానీయం

**అవసరమైనవి:**

తాజాగా తయారుచేసిన గూస్బెర్రీ రసం - 4 టేబుల్ స్పూన్లు, దాల్చిన చెక్క పొడి - 1 టేబుల్ స్పూన్, కరివేపాకు - 5-6

తయారీ విధానం: సిఫార్సు చేసిన మొత్తంలో ఉసిరికాయ రసం, దాల్చిన చెక్క పొడి, కరివేపాకు మరియు 2 కప్పుల నీటిని బ్లెండర్‌లో కలపండి. పానీయం చేయడానికి బాగా రుబ్బాలి. ఈ రసాన్ని రోజూ, ఉదయం, అల్పాహారానికి ముందు త్రాగాలి. ఈ పానీయంలో చక్కెర లేదా ఉప్పు కలపవద్దు.

**జీవనశైలి మార్పు:** మధుమేహం లక్షణాలు చికిత్స కోసం ఈ హెూం రెమెడీ అనూహ్యంగా బాగా పనిచేస్తుంది. క్రమం తప్పకుండా, సరైన మొత్తంలో ఉపయోగించండి. అయితే, కొన్ని ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులు చేస్తే మాత్రమే ఈ సహజ ఔషధం తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందని గమనించాలి. మీ ఆహారం నుండి చక్కెరను పూర్తిగా తొలగించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ మితంగా వ్యాయామం చేయడం, ధూమపానం మరియు మద్యం వంటి చెడు అలవాట్లను విడిచిపెట్టడం వంటి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి.





**మెంతికూర:** మెంతుల్లో నీరు, ప్రోటీన్, కొవ్వు మరియు పిండి పదార్థాలు ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పొడిని నీళ్లలో/పాలవిరుగుడులో కలిపి రోజూ తాగితే మధుమేహం అదుపులో ఉంటుంది. వీటిలో ఐరన్, సోడియం మరియు పొటాషియం వంటి ఖనిజాలతో పాటు థయామిన్ మరియు నికోటిన్ వంటి ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి మరియు శరీరాన్ని సమతుల్యం చేయడానికి మెంతులను ఉపయోగిస్తారు. మెంతులలోని విటమిన్ ఎ మధుమేహం వల్ల వచ్చే దృష్టి నష్టాన్ని నివారిస్తుంది.

నేరేడు పండ్లు: నవల పండులో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ మరియు విటమిన్ బి వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. నవల పండులోని ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. నవల పండు గింజల పొడిని వేడి నీటిలో కలిపి రోజూ తాగితే మధుమేహం నయమవుతుంది. మధుమేహం అదుపులోకి వస్తుంది. నవల గింజ సారం ప్యాంక్రియాస్‌ను బలపరుస్తుంది మరియు దాని స్రావాన్ని నియంత్రిస్తుంది.

## పర్యావరణాన్ని కాపాడాలి

మనం పర్యావరణాన్ని కాపాడుకోవాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. కాలుష్యాన్ని నివారించే దిశగా చర్యలు చేపట్టాలి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. దీనివల్ల భూమి కలుషితమై, మానవాళి నాశనానికి దారితీస్తుంది. అందుకే చెట్లను పెంచాలి. లేకపోతే ఆక్సిజన్ సరిపోయినంతా ఉండదు. రోడ్ల వెంట మొక్కలను నాటాలి. మన జీవన విధానంలోనూ మార్పు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వాడటం వల్ల కొంతమేరకైనా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు.

అంతేకాదు.. అడవులను నరకకూడదు. నరికినా ఆ స్థానంలో ఒక మొక్కను పెంచాలి. ఇళ్ల మధ్య కూడా చిన్న చిన్న మొక్కలను పెంచాలి. లేవగానే పచ్చని చెట్లను చూడటం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఎక్కువగా చెట్లను పెంచితే వర్షాలు కూడా బాగా కురుస్తాయి. దాంతో పంటలూ బాగా పండుతాయి. మొక్కలను నాటడమే కాకుండా, వాటికి ప్రతిరోజూ నీళ్లు పోయాలి. కాబట్టి మన పర్యావరణాన్ని బాధ్యతగా మనమే కాపాడుకోవాలి.



## దేశంలోనే ‘అత్యంత మహిమాన్విత్య క్షేత్రం’

# శ్రీశైలం

### జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలగలసి ఉన్న క్షేత్రం శ్రీశైలం ఒక్కటే





శ్రీశైలం: జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠం కలగలసి ఉన్న మహాక్షేత్రం శ్రీశైలం ఒక్కటే. ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠాల్లో మూడు ప్రాంతాల్లోనే శక్తిపీఠం, జ్యోతిర్లింగం కలిసి ఉన్నాయి. కానీ శ్రీశైల క్షేత్రంలో మాత్రమే ఒకే ప్రాంగణంలో శక్తిపీఠం, జ్యోతిర్లింగం రెండు కలగలసి ఉన్నాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత మహిమానిత్యక్షేత్రంగా శ్రీశైలం విరాజిల్లుతుంది. అందుకే ఈ క్షేత్రానికి నిత్యం భక్తుల రద్దీ కొనసాగుతుంది. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగాణం మొత్తం మారుమోగుతుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలు మొత్తం 12 ఉన్నాయి. అష్టాదశ శక్తిపీఠాలు 18 ఉన్నాయి. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు ఉన్నా, కేవలం మూడు ప్రాంతాల్లోనే జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్నాయి. జ్యోతిర్లింగ స్వరూపుడు మల్లికార్జున స్వామి, శక్తిపీఠం భ్రమరాంబాదేవి కొలువైంది ఒకచోటనే. అలాగే జ్యోతిర్లింగ స్వరూపుడు విశ్వనాథుడు, శక్తిపీఠం విశాలాక్షి ఉత్తరప్రదేశ్‌లోని కాశీలో కొలువై ఉన్నారు. అలాగే జ్యోతిర్లింగ స్వరూపుడు మహాకాళేశ్వరుడు, శక్తిపీఠం మహాకాళి దేవి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినీలో కొలువై ఉన్నారు. కానీ వేరు వేరు ప్రదేశాల్లో వీరు కొలువై ఉన్నారు. స్వామివారి ఆలయం ఒకచోట, అమ్మవారి ఆలయం మరోకచోట ఉంటుంది. శ్రీశైలంలో మాత్రమే మల్లికార్జున స్వామి, భ్రమరాంబాదేవి ఒకే ఆలయ ప్రాంగాణంలో కొలువై ఉన్నారు. దీంతో ఈ క్షేత్రం అత్యంత మహిమానిత్య క్షేత్రంగా పేరొందింది. భక్తులు కూడా ఒకే ఆలయ ప్రాంగాణంలో జ్యోతిర్లింగం, శక్తిపీఠం కొలువై ఉండడంతో మహాశక్తిగా, మహిమా నిత్యంగా భావించి వేల సంఖ్యలో తరలి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించు కుంటున్నారు. భక్తుల కొరిన కొర్కెలు తీర్చే స్వామి అమ్మ వార్లుగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్ర సందర్శనకు భారతదేశం నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి సైతం భక్తులు తరలి వచ్చి స్వామి అమ్మ వార్లను దర్శించు కుంటున్నారు.




# పడిలేచిన పట్టణం.. ఇక్కడికి వెళ్తే యూరప్ చూసినట్లే!





భూకంపం... భవనాన్ని కూల్చగలుగుతుంది తప్ప... నిర్మాణ స్ఫూర్తిని కాదు. భుజ్ పట్టణంలో పర్యటించిన వాళ్లు ఈ మాటను ఒకటికి వందసార్లు గుర్తు చేసుకుంటారు. రెండు దశాబ్దాల నాటి భూకంపం గుర్తుకు వస్తే శిథిలాలు కళ్ల ముందు మెదులుతాయి. వెన్నులో వణుకు మొదలవుతుంది. ఇప్పుడు భుజ్‌ని చూస్తే... అప్పుడు చూసిన ఆ పట్టణం ఇదేనా! అని ఆశ్చర్యం కలుగుతుంది.




గంటపై వీక్షణం! భుజ్‌లో దిగి చుట్టూ చూస్తే మొదటగా దృష్టిని ఆకర్షించేది బెల్‌టవర్. ఆ టవర్‌తో కలగలిసి ఉన్న ప్రగ్ మహల్. బెల్ టవర్ మీద నుంచి భుజ్ పట్టణం మొత్తం కనిపిస్తుంది. ఈ మహల్ ఇండో యూరోపియన్ నిర్మాణ శైలిలో ఉంటుంది. రెండవ ప్రగ్‌మాజీ నిర్మించిన ఈ మహల్‌కి యూరోప్ ఆర్కిటెక్ట్ కలొనెల్ హెన్రీ సెయింట క్లెయిర్ వికిన్స్ డిజైన్ చేశాడు. స్థానిక మిస్త్రీలు పనిచేశారు. ఈ మహల్‌లో అడుగుపెడితే కాళ్ల కింద ఇటాలియన్ మార్బుల్ నునుపుదనం, కళ్ల ముందు పాలరాతి గోడకు చెక్కిన జాలీ వర్క్ సౌందర్యం ఆకట్టుకుంటాయి. ప్రగ్ మహల్ తర్వాత తప్పక చూడాల్సిన నిర్మాణం ఆయినా మహల్, అందులోని హాల్ ఆఫ్ మిర్రర్స్ గది.

హాల్ ఆఫ్ మిర్రర్స్ : దీనిని డిజైన్ చేసిన ఆర్కిటెక్ట్ రామ్‌సిన్హ్‌ది ఇరవై ఏళ్ల పాటు యూరోప్‌లో పని చేసిన అనుభవం. అందుకే భుజ్ పర్యటనలో యూరప్ గుర్తు వస్తుంటుంది. అందులో అద్దాల అమరిక ఒక అద్భుతం, అలాగే బంగారు కోళ్ల మంచం కూడా. దానిని చూడగానే బంగారు కోళ్ల మంచం మీద శయనించిన జమీందారు ఎవరు? అనే సందేహం కలుగుతుంది. ఆ సందేహానికి సమాధానంగా ఆ గదిలోనే ఆ సంస్థానాధీశుడు లఖ్‌పత్‌జీది చిత్రపటం ఉంటుంది. దర్బార్ హాల్‌లో ఆడియెన్స్ హాల్, ప్లెజర్ హాల్, యాంటీ చాంబర్, మ్యారేజ్ హాల్ ఉన్నాయి. మ్యారేజ్ హాల్‌నే ఇప్పుడు... భుజ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వస్తువుల మ్యూజియంగా మార్చారు. ఈ మ్యూజియంలో ప్రాచీన కచ్ రాత ప్రతులు, నాణేలు, కోరి కచ్ కరెన్సీ. ప్రాచీన కళాకృతులు, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్‌లు, సంగీత వాయిద్యాలు, లోహపు పాత్రలను చూడవచ్చు.

స్వామి నారాయణ్ ఆలయం : ఇక భుజ్ టూర్‌లో మరో నిర్మాణ అద్భుత స్వామినారాయణ్ టెంపుల్. భూకంపం తర్వాతి పునర్నిర్మితాల్లో ఇదీ ఒకటి. కచ్ డెజర్ట్ సఫారీ వంటివన్నీ పూర్తయిన తర్వాత భుజ్ పర్యటనలో ఆ పట్టణంలోని మార్కెట్‌లన్నింటినీ ఓ చుట్టు చుట్టి రాకపోతే చాలా మిస్సయినట్లే.



రిసెప్షన్ హాల్



బెల్‌టవర్

# ‘ఎల్‌నినో’తో తక్కువ వర్షాలు



**విజయనగరం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు ఉన్నా యని, దాని ప్రభావంతో జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలి పారు. ఏపి సామూహిక ప్రకృతి వ్యవసాయం, ఏపి రైతు సాధికారిక సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణను గురువారం కలెక్టర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్షాభావ పరిస్థితులను తట్టుకొనే, రసాయన ఎరువులు లేని, తక్కువ పెట్టుబడి గల ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు అవలంబించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలను త్వరగా పూర్తిచేసి ఖరీఫ్‌కు ముందే రైతుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో నూరు శాతం రైతులు ప్రకృతి వ్యవసాయానికి మారేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వారిని ప్రోత్సహించాలని సూచించారు. రసా యన ఎరువుల వాడకంతో నిస్సారమైన భూమి, ప్రకృతి వ్యవ సాయం ద్వారా సారవంతం అవుతుందని, ప్రజలకు ఆరోగ్య వంతమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో...

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, ఏపి సిఎన్‌ఆర్‌ఎఫ్ సంస్థ డిపిఎం ఆనందరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారు లు, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, రైతు సాధికారిక సంస్థ అధికారులు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.సింహా చలం, ఎం.శంక ర్రావు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేసినప్పటికీ నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ 1నుంచి అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లేబర్ కోడ్లకు నిరసనగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.శివ, పి.వరదరాజు, బి.రవి, గుంపస్వామి, ఆనంద్, గంగరాజు, సుజాత, ఇప్పలమ్మ, పాపలమ్మ, లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.కొమరాడ : కేంద్ర ప్రభు త్వం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. బ్లాక్ డే సందర్భంగా కార్మికు లతో కలిసి మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్లకు నిరసనగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, ఆ దిశగా భవిష్యత్తులో జరిగే పోరాటాలకు కార్మికులు, రైతులు, కూలీలు, దళితులు, గిరిజ నులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. వీరఘట్టం : లేబర్ కోడులను రద్దు చేయాలని గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ వర్కర్లు నిరసన చేపట్టారు.

# సీసీ రహదారులను ప్రారంభించిన మంత్రి డోలా



**టంగుటూరు, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం శివపురం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకం నిధులు రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను గురువారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పలు వురు అధికారులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్డు, డ్రైనేజీలను పూర్తి చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ఒకటో తేదీన పింఛన్లను పంపిణీ చేస్తున్నా మన్నారు. సూపర్ సిక్స్ పథకంలోని ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంక ట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం జయంతి బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, తహ సీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన పుర కమిషనర్ నయీం మహమ్మద్



**అధోని, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో ఉన్న అన్న క్యాంటీన్‌ను గురువారం ఉదయం పురపాలక సంఘం కమిషనర్ నయీం మహమ్మద్ పరిశీలించారు. అల్పాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడారు. క్యాంటీన్‌లో సమస్యలు సృష్టించిన, సిబ్బంది ప్రవర్తన తీరు ఇబ్బందికరంగా ఉంటే క్యాంటీన్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు. పరిశుభ్రతను పాటించి, శుద్ధి నీటిని అందించాలని సిబ్బందిని కోరారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం : ఎస్‌పి




**చీపురుపల్లి, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి ఎఆర్ దామోదర్ అన్నారు. చీపురుపల్లి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన సర్కిల్ భవనాన్ని చీపురుపల్లి డిఎస్‌పి ఎస్ రాఘవులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి విశ్రాంత ఉద్యోగులు సైబర్ మోసాలకు ఎక్కువ శాతం గురవుతున్నారన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా అరెస్టు చేస్తామంటూ భయపెట్టిన వారిని నమ్మకుండా అవసరమైతే 1974 నెంబర్‌కు గాని డయల్ 100కు గాని ఫోన్ చేసి పోలీసులు సహకారం తీసుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్లు ధరించిన కారణంగా సుమారు జిల్లాలో 200 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు.

## చోడి, మొక్కజొన్న పంటలపై అవగాహన



**పద్మనాభం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఆత్మ పథకంలో భాగంగా రైతులకు చోడి మొక్కజొన్న పంటలపై సస్యరక్షణ చర్యలను భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బొడ్డేపల్లి విజయకుమార్ గురువారం వివరించారు. చోడి కొనుగోలు కేంద్రం త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఏప్రిల్ రెండో వారంలో నువ్వులు 100 శాతా రాయితీ మీద సరఫరా చేస్తామన్నారు. ప్రతి రైతూ రైతు రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని చెప్పారు. చోడి పంటలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ, మొక్కజొన్న పంటలో ఎరువులు వినియోగం గురించి కృషి విజ్ఞాన కేంద్రం కొండంపూడి శాస్త్రవేత్త రాజ్‌కుమార్ విపులంగా వివరించారు. కార్యక్రమంలో పద్మనాభం సొసైటీ ప్రెసిడెంట్ ఎం.అప్పలనాయుడు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ డాక్టర్ జ్యోతిర్మయి, వ్యవసాయ సహాయకులు దిలీప్ గౌస్, రైతులు పాల్గొన్నారు.

# ‘జ్యోతిర్గమయ’తో ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి




**మధురవాడ, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా సమాజంలో జీవిస్తున్న ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తు న్నట్లు విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్ వద్ద అవకాశాలు లేని ట్రాన్స్ జెండర్లకు గురువారం జ్యోతిర్గమయ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెం డర్లు సిగల్ పాయింట్‌లు, షాప్‌ల వద్ద భిక్షాటన చేయడం, కొన్ని సందర్భాలలో సామాన్యులపై దౌర్జన్యాలకు పాల్పడటంపై ఫిర్యాదులొచ్చాయని తెలిపారు. దీనిపై ట్రాన్స్ జెండర్లు, వారి గురువు లతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకొని, వారికి సమాజంలో గుర్తింపు కలిగే జీవనం కలిగిం చేందుకు జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల వివరా లను సేకరించి వారి విద్యార్హతలను ఉద్యోగ అవకాశాలు, వ్యాపార రుణాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 20 మందికి జివిఎంసిలో ఉపాధి జివిఎంసిలో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి కల్పించినట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. మరో ఆరుగురికి స్వయం ఉపాధిలో భాగంగా పాన్?, కిరణాషాప్‌ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణాలు కల్పించినట్లు వివరించారు.

# లేగదూడల సంరక్షణే లక్ష్యం



**మేదరమెట్ల, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** లేగదూడల సంరక్షణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఈవో మురళీకృష్ణ అన్నారు. కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన లేగ దూడల ప్రదర్శన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దూడల మరణాల శాతం తగ్గించేందుకు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. దూడలకు వస్తున్న వ్యాధులు.. వాటికి అందించే చికిత్సల గురించి వివ రించారు. పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లేగ దూడల ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో...

అద్దంకి పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మయ్య, వైద్యులు సైదయ్య, రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు కరిచేటి రాం బాబు, శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.

# పిఆర్‌ఎస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** మండలంలోని కుమిలి గ్రామంలో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పిఆర్‌ఎస్ కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్‌ను ఎస్‌ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు పొట్లూరి ఆర్థిక సహకారంతో, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్) కార్యక్రమాల్లో భాగంగా నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కుమిలి గ్రామం, పరిసర ప్రాంతాల ప్రజల సామాజిక అవసరాలను తీర్చడంలో ఈ కమ్యూనిటీ హాల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, అత్యాధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మించి అందించిన ఎస్‌ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడు తుందని, దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్‌ఎంఎస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు పొట్లూరి మాట్లాడుతూ సిఎస్‌ఆర్ కార్యక్రమాల్లో భాగంగా తమ సంస్థ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ అవసరం ఉందని గ్రామ పెద్దలు కోరడంతో రూ.1.60 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించామని చెప్పారు. కొప్పెర్ల గురుకుల పాఠశాలలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు, పూసపాటిరేగ హైస్కూల్‌లో రూ.1.8 కోట్లతో అదనపు గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పతివాడ, గుంపాం గ్రామాల్లో కూడా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మహంతి చిన్నమనాయుడు, మహంతి శంకర్రావు, దల్లి ముత్యాలరెడ్డి, కోట్ల రఘు, పతివాడ శ్రీను, బాల అప్పలరాజు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కుమిలి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేరాలని
## ఇంటింటా ప్రచారం



**ఆనందపురం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే లక్ష్యంతో ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం దుక్కవానిపాలెం, మెట్టమీద పాలెం, పెద్దిపాలెం పంచాయతీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌక ర్యాలను వివరిం చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశా లను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాలలో విశాలమైన ఆట స్థలం, ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## హీట్ పెంచేస్తున్న నభా.. శారీలోనూ ఇంత గ్లామరా?



టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగా గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే నభా, ఈసారి బ్లాక్ శారీలో చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. "ఇన్ మై శారీ ఎరా" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ చూస్తుంటే, తన స్టైల్ స్టేట్‌మెంట్‌ను మార్చుకోవాలని ఆమె గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు అర్థమవుతోంది. డార్క్ కలర్ నెట్టెడ్ శారీలో నభా ఇస్తున్న స్టిల్స్ ఆమెలోని కొత్త యాంగిల్‌ను బయటపెట్టాయి. సినిమా ఇండస్ట్రీలో ఒక నటి తన ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం చాలా ముఖ్యం. నభా నటేష్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఈ ఫోటోషూట్ చూస్తుంటే ఆమె కేవలం గ్లామర్ షోకే పరిమితం కాకుండా, విభిన్నమైన పాత్రలకు కూడా తాను సరిపోతానని మేకర్స్‌కు సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అసలు విషయానికి వస్తే, నభా నటేష్ ఇప్పుడు తన కెరీర్‌ను చాలా పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఒక ప్రమాదం కారణంగా కొంతకాలం సినిమాలకు దూరమైన ఆమె, ఇప్పుడు మళ్ళీ తన ఫామ్‌ను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, కంటెంట్ ఉన్న చిత్రాలపై ఆమె దృష్టి పెడుతున్నారు. తన ఇమేజ్‌కు సరిపోయేలా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ బాక్సాఫీస్ దగ్గర మళ్ళీ సత్తా చాటాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో కొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో ముఖ్యంగా నిఖిల్ హీరోగా రాబోతున్న 'స్వయంభూ' సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది ఒక పీరియడ్ డ్రామా కావడంతో నభా పాత్ర చాలా కీలకంగా ఉండబోతోందని సమాచారం. ఇవే కాకుండా 'నాగబంధం' అనే మరో విభిన్నమైన కథాంశంతో వస్తున్న సినిమాలో కూడా ఆమె నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు నభా కెరీర్‌కు చాలా ముఖ్యమైనవి. మరి ఆ సినిమాలు ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాయో చూడాలి.

## బిగ్ డే -- కంటెంట్లతో ఆకట్టుకునే ప్రయత్నం





టాలీవుడ్ మరో మంచి ఫ్రైడే కోసం ఎదురు చూస్తున్న టైంలో కంటెంట్ నమ్ముకున్న రెండు సినిమాలు ఇవాళ థియేటర్లలో అడుగు పెట్టాయి. ఆ నమ్మకంతోనే ముందు రోజు సాయంత్రం నుంచే ప్రీమియర్లు స్టార్ట్ చేశాయి. ప్రాథమికంగా వచ్చిన ఓవర్సీస్, తెలుగు రాష్ట్రాల రిపోర్ట్స్ చూస్తుంటే రెండు నిరాశపరచలేదనే కనిపిస్తోంది. ఆడియన్స్ ఇచ్చే తీర్పు ఎలా ఉండబోతోందో మధ్యానానికి క్లారిటీ వస్తుంది. స్పెషల్ షోలు దాదాపు అన్ని చోట్ల హౌస్ ఫుల్స్ కావడం విశేషం. ముందు బైకర్ విషయానికి వస్తే జనవరిలో నారి నారి నడుమ మురారితో హిట్టు కొట్టిన శర్వానంద్ ఈసారి ఎవరూ ఊహించని మేకోవర్ తో వచ్చాడు. బైక్ రేసింగ్ కాన్సెప్ట్ కావడంతో ఒంటిని కష్టపెట్టుకుని, బరువు తగ్గి చాలా డెడికేషన్ ఇచ్చాడు. ట్రైలర్ లోనే అవి బయటపడ్డాయి. రాజశేఖర్ మొదటిసారి హీరో తండ్రి పాత్రకు ఎస్ చెప్పడం అంచనాల పరంగా ప్లస్ అయ్యింది. రేసింగ్ కాన్సెప్ట్ తో పాటు ఫాదర్ సన్ ఎమోషన్ మెయిన్ హైలైట్స్ లో ఒకటిగా చెబుతున్నారు. నీహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించిన రాకాసకు ప్రమోషన్లు పెద్ద ప్లస్ అయ్యాయి. రామ్ చరణ్ తో చేసిన పదకొండు నిమిషాల ఇంటర్వ్యూ బజ్ పెరగడానికి ఉపయోగపడింది. సంగీత్ శోభన్ టైమింగ్ మీద ఆడియన్స్ లో అంచనాలు ఉండటం, లేడీ డైరెక్టర్ మానస శర్మ ప్రమోట్ చేసుకున్న విధానం జనంలో సాఫ్ట్ కార్నర్ వచ్చేలా చేశాయి. విఎఫ్ఎక్స్, ట్విస్టులు, ఆర్టిస్టుల టైమింగ్ మీద ఫీడ్ బ్యాక్ అయితే పాజిటివ్ గా ఉంది. సోషల్ మీడియా సపోర్ట్ బానే ఉంది. ఇవాళ కనక రెండు సినిమాలు పాస్ అయితే బాక్సాఫిస్ కు మంచి ఊపు వస్తుంది. మార్చిలో దురంధర్ ది రివెంజ్ ఒక్కటే వసూళ్లు తేగా ఉస్తాద్ భగత్ సింగ్ నిరాశపరిచింది. సరైన ఫీడింగ్ లేక వేసవి వృధా అయిపోతోందని కలవపడుతున్న ట్రేడ్ వర్గాలకు రాకాస, బైకర్ సక్సెస్ కావడం చాలా అవసరం. సముతిరఖని తమిళ డబ్బింగ్ కార్మేని సెల్వం కూడా ఈ రోజే ఆడియన్స్ ముందుకు వచ్చింది కానీ టైటిల్, వీక్ ప్రమోషన్ల వల్ల జనాలను చేరలేకపోతోంది.




## లేడీ డైరెక్టర్ ట్రెండ్ సెట్ చేస్తుందా?



సినీ రంగంలో మహిళలు నటనలోకి పెద్ద సంఖ్యలోనే వస్తారు కానీ.. టెక్నికల్ సైడ్ వెళ్లే వాళ్లు తక్కువ. అందులోనూ దర్శకత్వం వైపు అడుగులు వేసే వాళ్లు మరీ తక్కువ. ఇన్నేళ్ల తెలుగు సినీ చరిత్రలో కాస్త పేరున్న లేడీ డైరెక్టర్ల లిస్టు తీస్తే అది డబుల్ డిజిట్‌కు కూడా వెళ్లదు. ఈ తరంలో చెప్పుకోదగ్గ మహిళా దర్శకురాలు అంటే నందిని రెడ్డి మాత్రమే. ఆమెలా ట్రెండీగా సినిమాలు తీస్తూ పేరు సంపాదించిన మహిళా దర్శకులు మరొకరు కనిపించరు. ఐతే ఇప్పుడు నందిని తరహాలో పురుష దర్శకులకు దీటుగా ట్రెండీ సినిమా తీయగల సత్తా ఉన్న దర్శకురాలిగా మానస శర్మ అనే కొత్తమ్మాయి ఆశలు రేకెత్తిస్తోంది. నిహారిక కొణిదెల ప్రొడక్షన్లో ఒక షార్ట్ ఫిలిం చేసి మెప్పించిన ఈ అమ్మాయి.. ఈ శుక్రవారం విడుదల కానున్న 'రాకాస'తో ఫీచర్ ఫిలిం దర్శకురాలిగా పరిచయం అవుతోంది. ఈ సినిమా ప్రోమోలు చాలా ఆసక్తికరంగా అనిపించాయి. ఇది ప్రేక్షకులను వినోదంలో ముంచెత్తే సినిమా అవుతుందనే అంచనాలున్నాయి. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో ఎంటర్టైన్మెంట్‌కు కేరాఫ్ అడ్రస్ అయిపోయాడు సంగీత్ శోభన్. మంచి కామెడీ టైమింగ్‌కు ఉన్న అతడితో హార్రర్ టచ్ ఉన్న ఫాంటసీ సినిమా చేయాలనుకోవడంతోనే మానస సగం విజయం సాధించింది. ప్రోమోల్లో కథాంశం, విజువల్స్, ఫన్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. మానస నరేషన్ చాలా ట్రెండీగా అనిపించింది టీజర్, ట్రైలర్లలో. ఆమెను నమ్మి నిహారిక పెద్ద బడ్జెట్టే పెట్టినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ కూడా బాగున్నాయి. కావాల్సిందల్లా మంచి టాకే. ఈ రోజు రాత్రి ప్రిమియర్స్ నుంచి టాక్ వచ్చిందంటే 'రాకాస' మంచి విజయం సాధించబోతున్నట్లే. అదే జరిగితే తెలుగు సినిమాకు చాన్నాళ్ల తర్వాత ఓ ట్రెండీ లేడీ డైరెక్టర్ దొరికినట్లే. మానస లుక్స్.. 'ఓయ్' సినిమాలో షామిలిని తలపించేలా ఉండడంతో ఆమె ఆల్రెడీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇక కంటెంట్‌తోనూ మెప్పించిందంటే తన పేరు మార్మోగడం ఖాయం.

## అట్లీ రిస్క్ తీసుకోలేకపోతున్నారా?




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వస్తుందంటే సోషల్ మీడియాలో రచ్చ మామూలుగా ఉండదు. ఏప్రిల్ 8వ తేదీ కోసం అభిమానులు చాలా కాలంగా వెయిట్ చేస్తున్నారు. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో రాబోతున్న తన 22వ సినిమా "ఆా22 నుంచి ఏదైనా ఒక అదిరిపోయే వీడియో అప్డేట్ వస్తుందని అందరూ ఆశించారు. అయితే ఇప్పుడు సీన్ మారింది. ఫ్యాన్స్ ఆశించిన గ్లింప్స్ లేదా టీజర్ ఈసారి రావడం లేదని తెలుస్తోంది. దీనికి బదులుగా కేవలం టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తోనే మేకర్స్ సరిపెట్టే అవకాశం ఉంది. సాధారణంగా ఇంత పెద్ద ప్రాజెక్టుల విషయంలో గ్లింప్స్ రాకపోవడం అనేది అభిమానులకు కొంత నిరాశ కలిగించే విషయమే. కానీ ఇక్కడ దర్శకుడు అట్లీ ఒక పక్కా ప్లాన్‌తోనే అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. కేవలం పుట్టినరోజు కదా అని ఏదో ఒక వీడియోను హడావిడిగా వదలడం కంటే, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఉండటమే మేలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే రిస్క్ తీసుకోకుండా కేవలం ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌తోనే సినిమాపై ఉన్న క్రేజ్‌ను మెయింటైన్ చేయాలని టీమ్ డిసైడ్ అయ్యింది. అసలు విషయానికి వస్తే, ఈ అప్డేట్ ఆగిపోవడానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ అని తెలుస్తోంది. ఇదొక సైన్స్ ఫిక్షన్ సినిమా కావడంతో గ్రాఫిక్స్ పనితనం చాలా కీలకం. ప్రస్తుతం అనుకున్న స్థాయిలో విజువల్ అవుట్‌పుట్ రాకపోవడంతో, అరకొర విజువల్స్‌తో టీజర్‌ను రిలీజ్ చేయడం కంటే దాన్ని పక్కన పెట్టడమే ఉత్తమమని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఏదో ఒక వీడియోను రిలీజ్ చేసి ఆ తర్వాత నెగిటివ్ బజ్ తెచ్చుకోవడం కంటే, పర్ఫెక్ట్ టైమ్ కోసం వెయిట్ చేయడం మంచి స్ట్రాటజీ అని చెప్పొచ్చు. ఇటీవలి కాలంలో పెద్ద సినిమాలకు సోషల్ మీడియాలో మొదట్లో చిన్న నెగిటివ్ టాక్ వచ్చినా అది సినిమా ఫలితంపై గట్టి ప్రభావం చూపుతోంది. ఒకసారి నెగిటివ్ ఇంప్రెషన్ పడితే దాన్ని మళ్ళీ పాజిటివ్ గా మార్చుకోవడానికి చిత్ర బృందం చాలా కష్టపడాల్సి వస్తోంది. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కావడంతో, మొదటి అడుగులోనే ఎలాంటి తప్పులు జరగకూడదని అట్లీ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. మంచి కంటెంట్ ఉన్నప్పుడు అది కొంచెం ఆలస్యంగా వచ్చినా ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటారు. ఇక మేకర్స్ ఇవ్వబోయే అప్డేట్ ఎలా ఉంటుందో చూడాలి.



# బిజినెస్ న్యూస్



## రూపాయి తెచ్చిన లాభాలు



రూపాయిలో స్పెక్యులేటివ్ ట్రేడ్ నియంత్రణకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టడంతో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ గణనీయంగా పుంజుకుంది. గురువారం రూపాయి ట్రేడింగ్ డాలర్‌తో పోలిస్తే 94.62 వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత 188 పైసలు పెరిగి 92.82 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 152 పైసల లాభంతో 93.18 వద్ద ముగిసింది. 2013 తర్వాత డాలర్‌తో పోలిస్తే, రూపాయి విలువకు అత్యధిక ఒక రోజు లాభం ఇదే. రూపాయి గణనీయంగా పుంజుకోవడం స్టాక్ మార్కెట్‌కు ఎనలేని సానుకూలత తెచ్చిపెట్టింది. భారీ నష్టాలతో ఆరంభమైన సెన్సెక్స్, రోజులో కనిష్ఠ స్థాయి నుంచి సుమారు 2,000 పాయింట్లు కోలుకుని, లాభాల్లో ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు ఇందుకు ఉపకరించాయి. బ్రెంట్ ముడి చమురు 7.67% పెరిగి 108.90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణిలోనే ఆరంభమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 872 పాయింట్ల నష్టంతో 72,262.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,134.32) ఆరంభమైంది. ఆ తర్వాత నష్టం 1588 పాయింట్లకు చేరి, సూచీ 71,545.81 పాయింట్లకూ దిగివచ్చింది. అక్కడ నుంచి పుంజుకుంటూ వచ్చిన సూచీ.. చివరకు 185.24 పాయింట్ల లాభంతో 73,319.55 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే గరిష్ఠమైన 73,568.54 ప్రకారం చూస్తే.. కనిష్ఠ స్థాయి నుంచి సూచీ 2,023 పాయింట్లు పుంజుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 33.70 పాయింట్లు పెరిగి 22,713.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 22,182.55 వద్ద కనిష్ఠాన్ని; 22,782.30 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మూడు రోజులే ట్రేడింగ్ జరిగిన ఈ వారంలో మొత్తం మీద సెన్సెక్స్ 264 పాయింట్లు; నిఫ్టీ 107 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 11 మినహా మిగతావన్నీ లాభాల్లోనే ముగిశాయి. ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 3.47%, టెక్ మహీంద్రా 2.67%, ఇన్ఫోసిస్ 1.9%, టీసీఎస్ 1.8% అధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.21%, బజాజ్ ఫైనాన్స్ 1.13% పెరిగాయి. ఏషియన్ పెయింట్స్ 2.46%, ఎటర్నల్ 2.13%, సన్‌ఫార్మా 1.96%, ఎన్‌టీపీసీ 1.33%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.31% తగ్గాయి. సాయి పేరెంటెరల్స్ షేరు, ఇష్యూ ధర రూ.392తో పోలిస్తే బీఎస్ఈలో 3.32% అధికంగా రూ.405 వద్ద ఈ షేరు నమోదైంది. చివరకు 3.67% లాభంతో రూ.406.40 వద్ద ముగిసింది. వ్యాపార లక్ష్యాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తూ, నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని, కార్యకలాపాల్లో పారదర్శకత అవలంబిస్తామని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. అనిల్‌కుమార్ తెలిపారు. హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్‌కు వారణాసిలోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్ నుంచి రూ.179.79 కోట్ల కాంట్రాక్టు లభించింది. రైలు ఇంజిన్లలో అమర్చే అత్యంత ఆధునిక కవచ్ 4.0 ఆన్‌బోర్డు పరికరాల సరఫరా, పరీక్షలు లాంటి బాధ్యతలను హెచ్‌బీఎల్ చేపట్టనుంది. టెలికాం, పర్యావరణ రంగాల నుంచి రూ.42.50 కోట్ల విలువైన పనులను బొండాడ ఇంజినీరింగ్ దక్కించుకుంది. తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి కమ్యూనికేషన్ టవర్లు, పరికరాల గదుల సరఫరాకు ఆర్డర్ లభించింది.


## మహీంద్రా వాహనాల ధరల పెంపు



ముంబయి: ఈనెల 6 నుంచి విద్యుదేతర ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల ధరలను 2.5% వరకు పెంచనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా గురువారం ప్రకటించింది. సంప్రదాయ ఇంధన ఇంజిన్ల (ఐసీఈ)తో నడిచే ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల సగటు ధరలు 1.6% పెరుగుతాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల పెంపు వేర్వేరుగా ఉంటుందని పేర్కొంది. కంపెనీ ఇటీవల ఆవిష్కరించిన ఎక్స్‌యూవీ7ఎక్స్‌ఓ వాహనం ధర తొలి 40,000 మంది కొనుగోలుదార్లకు మాత్రం పెరగదని, ఇతరులకు పెంపు వర్తిస్తుందని వివరించింది. విద్యుత్తు మోటార్‌సైకిల్ రోడ్‌స్టర్ 9.1 కేడబ్ల్యూహెచ్ ధరను రూ.60,000 తగ్గిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించింది. సంస్థ సొంతంగా అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేస్తున్న 4680 బ్యాటరీసెల్ ధరకు అనుగుణంగా ఈ బైక్ ధరను తగ్గిస్తున్నట్లు వివరించింది. గిగాఫ్యాక్టరీలో సెల్ ఉత్పత్తి పెరిగే కొద్దీ, వ్యయాలు తగ్గుతున్నాయని, ఈ ప్రయోజనాన్ని కొనుగోలుదార్లకు బదిలీ చేస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. ఇప్పటివరకు ఈ బైక్ ధర రూ.1,89,999 కాగా, ఇకపై రూ.1,29,999 అవుతుంది. కొన్ని ఛానళ్ల ద్వారా, పరిమిత సంఖ్యలో వాహనాలే ఈ ధరకు లభిస్తాయని సంస్థ పేర్కొంది. ఏప్రిల్ 3న సాయంత్రం 6:00 - 9:00 గంటల మధ్య సంస్థ వెబ్‌సైట్‌లో ఈ బైక్‌ను బుక్ చేసుకోవచ్చు.



## ఫార్మాపై నూరు శాతం టారిఫ్.. భారత కంపెనీలపై ప్రభావమెంత?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ వార్ ప్రకటించారు. విదేశాల నుంచి దిగుమతయ్యే పేటెంట్ పొందిన మందులపై నూరు శాతం పన్ను విధించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఆయన సంతకం చేశారు. ఔషధాలు, ఔషధ ముడి పదార్థాల దిగుమతుల వల్ల జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందని, అందుకే సుంకాలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫార్మాపై సుంకాలకు వైట్‌హౌస్ సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో గురువారం దేశీయ ఫార్మా స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇంతకీ టారిఫ్‌ల ప్రభావం భారతీయ కంపెనీలపై ఏ మేర ఉంటుంది? 'మోస్ట్ ఫేవర్డ్' కింద ఒప్పందాలు చేసుకున్న ఫార్మా కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటుచేస్తే.. వాటి పేటెంట్, ఇతర ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలూ ఉండవు. అమెరికా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోని కంపెనీల పేటెంట్ మందులపై 100% వరకు దిగుమతి సుంకం విధిస్తారు. ధరల ఒప్పందం కుదుర్చుకోకుండా ఒకవేళ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నట్లయితే ప్రస్తుతం 20% పన్ను ఉంటుంది. అది నాలుగేళ్లలో 100%కి పెరుగుతుంది. ప్రస్తుతానికి జనరిక్, బయోసిమిలర్, అత్యవసర మందులకు ఈ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. దేశీయ కంపెనీలు అత్యధికంగా జనరిక్ మందులను అమెరికాకుకు ఎగుమతి చేస్తుంటాయి. ఈ మందులపై ప్రస్తుతం పన్ను లేదు కాబట్టి, భారత ఫార్మా రంగానికి టారిఫ్‌ల భారం ప్రస్తుతానికి లేనట్లే. భవిష్యత్తులో జనరిక్ మందులను కూడా సమీక్షిస్తామని వైట్‌హౌస్ పేర్కొంది. ఒకవేళ జనరిక్ మందులపై పన్నులు విధిస్తే, భారత కంపెనీలకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అయితే, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, బయోకాన్ వంటి కంపెనీలు జనరిక్ మందులతో పాటు పేటెంట్ మందులు కూడా అమెరికాలో విక్రయిస్తున్నాయి. కాబట్టి ఆయా కంపెనీలపై పన్నుల భారం పడే అవకాశం ఉంటుంది. టారిఫ్‌లపై చర్చలు జరిపేందుకు పెద్ద కంపెనీలకు 120 రోజులు, మిగతా సంస్థలకు 180 రోజుల సమయమిచ్చింది.

## యుద్ధం తీవ్రరూపం దాల్చితే..
## తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి : చైనా హెచ్చరిక



బీజింగ్ : మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రరూపం దాల్చితే తీవ్ర పరిణామాలు ఉంటాయని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి హెచ్చరించారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌కి గురువారం వాంగ్ యి ఫోన్‌చేసి పశ్చిమాసియా ఘర్షణలపై మాట్లాడారు. మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రమైతే ప్రాంతీయ స్థిరత్వానికి, ప్రపంచ ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లుతుందని వాంగ్ అయి అన్నారు. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కాగా, ఇరాన్‌లో నెల రోజులకు పైగా కొనసాగుతున్న సంఘర్షణ వల్ల అపారమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించాయి. ఈ ఘర్షణలు సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాల భద్రత పైనా, స్థిరత్వపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. కాల్పుల విరమణ యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించడంపైనే దృష్టి పెట్టడమే తక్షణ కర్తవ్యం అని వాంగ్ ఫర్హాన్‌కి నొక్కి చెప్పినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. అదే సమయంలో ఉద్రిక్త తలు కొనసాగితే.. కీలకమైన ప్రపంచ ఇంధన కారిడార్ అయిన హోర్ముజ్ జలసంధిలో అస్థిరత కొనసాగడానికి దారితీయవచ్చునని వాంగ్ యి హెచ్చరించారు. అలాగే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చర్యలు ఘర్షణను పెంచకుండా ఉండాలి. అనధికారిక సైనిక చర్యలను చట్టబద్ధం చేయకూడదు. లేకపోతే పరిణామాలు వినాశకరంగా ఉంటాయి. దీనివల్ల చిన్న, మధ్యతరహా దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి అని వాంగ్ పేర్కొన్నట్లు ప్రకటన పేర్కొంది. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడానికి సౌదీ అరేబియాతో కలిసి పని చేయడానికి చైనా సిద్ధంగా ఉందని వాంగ్ తెలిపారు. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడటం, పౌరులు -- సైనికేతర లక్ష్యాలపై దాడులను నిలిపివేయడం, సముద్ర మార్గాల భద్రతను నిర్ధారించడం వంటి అంశాలతో చైనా- పాకిస్తాన్‌లు చొరవతో ఐదు సూత్రాలను ప్రతిపాదించినట్లు కూడా వాంగ్ ఫర్హాన్‌తో ప్రస్తావించినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. వాంగ్ యి మాటలకు ఫైసల్ బిన్ ఫర్హాన్ స్పందించారు. ఈ యుద్ధం ప్రాంతం - ప్రపంచంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, సంఘర్షణను ముగింపు పలకడానికి ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై చైనాతో సంప్రదింపులు, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి సౌదీ రాజధాని రియాద్ ఆశిస్తోందని ఆయన అన్నారు.


## ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా నిరసన గళం..



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీలో విభేదాలు రోడ్డెక్కాయి. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా విడుదల చేసిన వీడియో సందేశం హాట్ టాపిక్ అయింది. రాజ్యసభలో తమ పార్టీకి కేటాయించిన సమయంలో తనను మాట్లాడకుండా అడ్డుకోవాలని ఆప్ నాయకత్వమే ప్రయత్నిస్తోందన్నారు. దీని కోసమే రాజ్యసభ సెక్రటేరియట్‌కు అధికారి కంగా లేఖ రాసిందని కూడా ఆయన వెల్లడించారు. 'నా నోరు నొక్కినంత మాత్రాన, మీరు గెలిచినట్టుకాదు' అంటూ సొంత పార్టీకి రాఘవ్ సూచించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. ఓడించలేరన్నారు. పార్లమెంట్‌లో తాను సామాన్యుడి గొంతుకగా నిలిచినందుకే తనపై ఈ ఆంక్షలు విధించారని రాఘవ్ పేర్కొన్నారు. తనను అణచివేయాలని చూస్తే ఊరుకోనని హెచ్చరిస్తూ, 'నన్ను శాంతంగా ఉన్న నది అను కోవద్దు.. సమయం వస్తే వరదలా మారతాను' అని పార్టీ నాయకత్వానికి సవాల్ విసి రారు. రాఘవ్ తీరుపై ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సహా పలువురు తీవ్రంగా స్పందించారు. కేజ్రీవాల్ కష్టాల్లో ఉన్నప్పుడు రాఘవ్ చడ్డా లండన్‌లో ఉండి తప్పించుకున్నారని ఆరోపిం చారు. బీజేపీకి భయపడి ఆయన కేవలం 'సాఫ్ట్' ఇష్యూస్ (ఎయిర్‌పోర్ట్ ఫుడ్ వంటివి) మీద మాట్లాడుతున్నారని, అసలైన రాజకీయ పోరాటం చేయడం లేదని విమర్శించారు.

ఇలా ఉండగా, పార్టీ ఆయన్ని రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఇదే ప్రస్తుత పరిణామాలకు తక్షణ కారణమైంది.

## 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర



న్యూయార్క్ : అంతరిక్ష పరిశోధనల్లో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మానవుడు మళ్లీ చంద్రుడి వద్దకు పయనమయ్యాడు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రమండల యాత్ర 'ఆర్టెమిస్-2' దిగ్విజయంగా ప్రారంభమైంది. గురువారం తెల్లవారుజామున 4.06 నిమిషాలకు ఈ ప్రయోగం మొదలైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి సమీపానికి వెళ్లి పరిశోధనలు చేయనున్నారు. నలుగురు వ్యోమగాముల బందం చంద్రుని చుట్టూ పది రోజుల పాటు ప్రయాణించి, అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డులను సష్టించబోతోంది.

విజయవంతమైతే .. నేరుగా చంద్రుడి పైకి

ఆర్టెమిస్-2 అనేది ఒక ప్రయోగం మాత్రమే కాదు. చంద్రునిపై శాశ్వత మానవ ఉనికిని ఏర్పాటు చేసే 'ఆర్టెమిస్ ప్రోగ్రామ్'లో అత్యంత కీలకమైనది. చంద్రుని ఉపరితలంపై మనుషులను దించడానికి ముందు చేసే కీలక పరీక్షలాంటిది. వాస్తవానికి ఈ ప్రయోగం ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 6:24 గంటలకు జరగాల్సి ఉంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో నాసా సాంకేతిక బందాలు సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించడంతో ప్రయోగం సజావుగా సాగింది. ఈ పది రోజుల యాత్రలో వ్యోమ గాములు కీలక పరిశోధనలను చేయనున్నారు. భూమి నుంచి సుమారు 4 లక్షల కిలోమీటర్ల అవతలికి వీరు వెళ్లే అవకాశం ఉంది. వ్యోమగాముల ప్రాణా లను రక్షించే లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, కమ్యూనికేషన్, నావిగేషన్ వ్యవస్థలు చంద్రుని వద్ద ఎలా పనిచేస్తాయో వీరు పరిశీలిం చనున్నారు. ఈ మిషన్ విజయ వంతమైతే, 'ఆర్టెమిస్ -3' ద్వారా చంద్రునిపై మనుషులను నేరుగా దించే ప్రక్రియ మరింత సులభతరం కానుంది. 1972లో అపోలో-17 తర్వాత, మళ్లీ ఇప్పుడు మానవ మేధస్సు చంద్రుడిని తాకేందుకు సిద్ధమైంది. భవిష్యత్ పరిశోధనలు, ప్రయోగాలలకు ఇది కీలకం కానున్నది.

ఆ నలుగురి నేపథ్యం

ఈ మిషన్‌లో పాల్గొన్న నలుగురు వ్యోమ గాముల గురించి ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే వారెవరు, వారి నేపథ్యం వివరాలేంటో తెలుసుకుందాం.

రీడ్ వైజ్‌మాన్ -- మిషన్ కమాండర్: వైజ్‌మాన్ అమెరికా నౌకాదళంలో అధికారిగా పనిచేశారు. 2009లో నాసాలో చేరిన ఆయనకు అంతరిక్షంలో 165 రోజుల అనుభవం ఉంది. ఈ మిషన్‌ను ఆయనే ముందుండి నడిపిస్తున్నారు.

విక్టర్ గ్లోవర్- పైలట్: ఈ మిషన్‌లో ఓరియన్ నౌకను నడిపించే బాధ్యత గ్లోవర్దే. ఈయన చంద్రుని పైకి వెళ్తున్న తొలి శ్వేత జాతీయేతర వ్యోమగామిగా చరిత్ర సష్టించారు. నౌకాదళంలో పైలట్‌గా పనిచేసిన అనుభవం ఈయనకు ఉంది. ఆ అనుభవమే. బాధ్యతను ఆయనకు అప్పగించేలా చేసింది.

క్రిస్టినా కోచ్- మిషన్ స్పెషలిస్ట్: మహిళా వ్యోమగాముల్లో అత్యధిక కాలం అంతరిక్షంలో గడిపిన రికార్డు ఈమె పేరిట ఉంది.

## అటార్నీ జనరల్ పదవి నుండి పామ్ బోండీని తొలగించిన ట్రంప్



వాషింగ్టన్ : యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధదించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలి పాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు.

యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను డోజ్ (అమెరికా న్యాయవ్యవస్థ ) జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

**అమెరికా ఆర్మీ చీఫ్ జనరల్ తొలగింపు**

అమెరికా ఆర్మీ చీఫ్ జనరల్ రాండీ జార్జ్‌ను కూడా తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సీనియర్ అధికారుల పదోన్నతులు, సైనిక నిర్ణయాలపై నియంత్రణపై రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌తో ఏర్పడిన తీవ్ర విభేదాల కారణంగా రాండీ జార్జ్‌ను తొలగించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

చీఫ్ జనరల్ పదవికి రాజీనామా చేయాలన్న హెగ్సెత్ నిర్ణయంపై వెంటనే జార్జ్ రాజీనామా చేసినట్లు అధికారిక మీడియా వెల్లడించింది. పెంటగాన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఈ నిర్ణయంపై వివరణనివ్వలేదు. తన, ట్రంప్ విజన్‌కు దగ్గరగా ఉన్న వ్యక్తి ఆ పదవిలో ఉండాలని హెగ్సెత్ కోరుకున్నట్లు నివేదిక తెలిపింది.

## ఇరాన్‌తో యుద్ధం వేళ.. అమెరికా ఆర్మీ చీఫ్‌పై వేటు



ఇరాన్ పై భీకర దాడులు కొనసాగుతోన్న వేళ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా సైన్యాధిపతి జనరల్ ర్యాండీ జార్జ్‌ని పదవి నుంచి వైదొలగాలని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కోరగా, ఆయన వెంటనే వైదొలిగినట్లు సమాచారం. ఈ విషయాన్ని పెంటగాన్ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. ఆర్మీలోని అత్యున్నతస్థాయి అధికారిని పదవి నుంచి వైదొలగాలని హెగ్సెత్ కోరినట్లు తెలిపాయి. రక్షణ విభాగాన్ని పునరుద్ధరించేందుకు హెగ్సెత్ వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. అందులోభాగంగానే ఇప్పటివరకు డజను మందికి పైగా ఉన్నతస్థాయి జనరల్స్‌ను, అడ్మిరల్స్‌ను పదవి నుంచి తొలగించారు. పదాతిదళ అధికారి అయిన జార్జ్ వెస్ట్‌పాయింట్ మిలిటరీ అకాడమీ నుంచి గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. మొదట గల్ఫ్ యుద్ధంతో సహా ఇరాక్, అఫ్గానిస్థాన్‌లలో కూడా సేవలందించారు. జో బైడెన్ హయాంలో 2021-2022 వరకు రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌కు సహాయకుడిగా పనిచేశారు. గతేడాది ఫిబ్రవరిలో అనేకమంది ఉన్నతస్థాయి అధికారులను హెగ్సెత్ పదవి నుంచి తొలగించారు. నాడు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్‌గా ఉన్న జనరల్ చార్లెస్ సీక్యూ బ్రౌన్‌పై ట్రంప్ వేటు వేశారు. అప్పటినుంచి ఉన్నతస్థాయి సైనిక జనరల్స్, అడ్మిరల్స్ ముందస్తు పదవీవిరమణ చేయడం లేదా బాధ్యతల నుంచి తొలగించడం వంటివి చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో తొలగింపుల నుంచి జార్జ్ బయటపడగా.. తాజాగా ఆయన కూడా పదవి నుంచి వైదొలిగారు. ఆకస్మిక పదవీ విరమణ నేపథ్యంలో అమెరికా సైన్యం.. ర్యాండీ సేవలను కొనియాడుతూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది.

**వ్యక్తిగత ఆయుధాలు తీసుకెళ్లేందుకు అనుమతి**

ఇదిలాఉండగా.. యూఎస్ దళాల రక్షణ కోసం హెగ్సెత్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సైనిక స్థావరా ల్లోకి వ్యక్తిగత ఆయుధాలు తీసుకెళ్లేందుకు సైనికులకు అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు. దళాల వ్యక్తిగత రక్షణను దృష్టిలోపెట్టుకొని ఈ అనుమతులు జారీ చేస్తున్నట్లు ఆయన ఓ వీడియోలో పేర్కొన్నారు.

## ఇరాన్ చర్చలకు రాకపోతే మరింత వినాశనాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది: ట్రంప్



టెహ్రాన్ : పశ్చిమాసియాలో యుద్ధం మరింత ముదిరింది. ఇరాన్‌లోని అల్బోర్జ్ ప్రాంతంలో గల అత్యంత ఎత్తైన 'బీ1' వంతెన లక్ష్యంగా అమెరికా - ఇజ్రాయెల్ దళాలు జరిపిన తాజా వైమానిక దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. 95 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దాడిలో సామాన్య పౌరులు పెద్ద సంఖ్యలో బలయ్యారని తెలుస్తోంది. ఉత్తర ఇరాన్‌లోని కరాజ్ నగరంలో ఉన్న ఈ బీ1 వంతెన.. ఆ దేశంలోని అత్యంత సంక్లిష్టమైన, ఎత్తైన నిర్మాణాలలో ఒకటిగా పేరుగాంచింది. ఈ వంతెనపై వరుసగా రెండుసార్లు క్షిపణి దాడులు జరిగాయి. మొదటి దాడి జరిగిన తర్వాత సహాయక చర్యలు చేపడుతుండగా, రెండవ దాడి జరిగినట్లు సమాచారం. మరణించిన వారిలో స్థానిక గ్రామాల నివాసితులతో పాటు, ప్రకృతి దినోత్సవం వేడుకల కోసం వంతెన సమీపంలో ఉన్న పర్యాటకులు కూడా ఉన్నారని సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడిని ధృవీకరిస్తూ, ఇరాన్ తన పద్ధతి మార్చుకోకపోతే మరిన్ని తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. 'ఇరాన్ లోని అతిపెద్ద వంతెన కూలిపోయింది, ఇరాన్ చర్చలకు రాకపోతే దేశం మరింత వినాశనాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది' అని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. 'పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం శత్రువు నైతిక పతనాన్ని సూచిస్తుంది. ఇలాంటి చర్యలు ఇరానియన్ల ధైర్యాన్ని దెబ్బతీయలేవు' అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు, 'నిర్మాణంలో ఉన్న వంతెనలు సహా.. పౌర నిర్మాణాలపై దాడులు చేయడం వల్ల ఇరానియన్లు లొంగిపోరు. ఇది కేవలం అయోమయంలో ఉన్న శత్రువు ఓటమిని, నైతిక పతనాన్ని మాత్రమే తెలియజేస్తుంది. ప్రతి వంతెనను, ప్రతి భవనాన్ని అంతకంటే బలంగా తిరిగి నిర్మిస్తాం. కానీ ఒకటి మాత్రం ఎప్పటికీ తిరిగిరాదు.. అది అమెరికా ప్రతిష్టకు కలిగిన నష్టం...' అని అత్యంత ఘాటుగా ఇరాన్ విదేశాంగమంత్రి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు.

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి

**- ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ**
**- ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం**




టెహ్రాన్ : అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశిం చారు. ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం, జాతీయ ప్రకృతి దినం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఒక సందేశం విడుదల చేశారు. అమెరికా- ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌లోని మినాబ్ పాఠశాలపై జరిగిన దాడి గురించి మొజ్తాబా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో 186 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అమెరికా ఏ దాడి చేసినా తిప్పికొడతాం : ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

టెహ్రాన్ : టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ గురువారం ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు.

## కువైట్ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై
## డ్రోన్ దాడి



కువైట్ సిటీ : జాతీయ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ (కెయుఎన్‌ఎ) శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. నేటి ఉదయం మినా అల్-అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది.

ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష

## – జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి ప్రత్యేక దృష్టి

## – విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్





**విశాఖపట్నం, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్** :విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి అధికారులు కృషి చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎమ్.అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నూతన విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జీవీఎంసీ ప్రత్యేక అధికారి హోదాలో జీవీఎంసీ కి విచ్చేసిన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ప్రత్యేక అధికారికి జీవీఎంసీ కమిషనర్ తోపాటు అదనపు కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ విభాగాల వారీగా ఉన్నతాధికారుల పేర్లు, విధులు జీవీఎంసీ ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. తదుపరి ప్రత్యేక అధికారి విభాగాల వారీగా సమీక్షిస్తూ జీవీఎంసీ ఆదాయ వ్యయలపై వ్యయ పరిశీలకులు,, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని విశాఖ నగర అభివృద్ధి లక్ష్యంగా జిపిఎంసి ఆర్థిక పరిపుష్టికి అధికారులు కృషి చేయాలన్నారు. తదుపరి ప్రజా రోగ్యం పై సమీక్ష నిర్వహిస్తూ నగరంలో పారిశుధ్య నిర్వహణ, క్లాప్ వాహనాలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు, వ్యర్థాల సేకరణ, తరలింపు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని కంపోస్టు తయారీ, విద్యుత్ ప్లాంటు, బయోగ్యాస్ ప్లాంటు, రీసైకిల్ విధానం, తోపాటు వ్యర్థాల నిర్వహణ, మిద్దె తోటల తో పచ్చదనం అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్లు, వెటర్నరీ విభాగం, మలేరియా విభాగం, స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొదలైనవి అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు లక్ష్యంగా అధికారులు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం పై సమీక్షిస్తూ నగరంలో రోడ్లు, కాలువలు, ఇతర పబ్లిక్ వర్క్స్ కు కేటాయించిన బడ్జెట్ వాటి వివరాల తో పాటు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, పార్కులు, గ్రీన్ బెల్టులు, సెంటర్ మీడియన్ల , పచ్చదనం అభివృద్ధి,నిర్వహణ, పలు ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్స్ , స్మార్ట్ సిటీ కార్పోరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం పురోగతి, భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధాన రోడ్లు పనుల పురోగతి, పలుచోట్ల చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, జీవీఎంసీ స్టేడియంలు, వీధి దీపాలు, తాగునీరు, మెకానికల్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, టిడ్కో ఇల్లు నిర్మాణం, అన్న క్యాంటీన్లు నిర్వహణ, మొదలైనవి జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారికి వివరించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. విశాఖపట్నం ఎంతో సువిశాలమైన అందమైన నగర మని, నగర ప్రజలు విశాఖ నగర అభివృద్ధికి ఎంతో సహకరిస్తారని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రాష్ట్రంలోని పెద్ద కార్పొరేషన్ అని ప్రజలకు కావలసిన అన్ని సర్వీసులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్ .వర్మ, పి.నలనయ్య, జాయింట్ డైరెక్టర్ అమృత్ విజయభారతి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ .ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఇంచార్జ్ డిడిహెచ్ వాసుకి, వ్యయ పరిశీలకులు సి. వాసు దేవ రెడ్డి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ ఎ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, ప్రణాళిక అధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి రోగుల జీవితాల్లో శంకర్ ఫౌండేషన్ కొత్త వెలుగులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్)** : కంటి రోగుల జీవితాల్లో శంకర్ ఫౌండేషన్ కొత్త వెలుగులు ప్రసాదిస్తోంది.

2025-26లో ప్రజలకు మరింత చేరువైన శంకర్ ఫౌండేషన్ తన అద్భుతమైన పనితీరును సాధించి. నేత్ర రోగులకు అద్వితీయమైన సేవలు అందించింది. ఆసుపత్రి స్థాపించినప్పటి నుండి 5.10 లక్షల కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం ఒక రికార్డు. ఈ ప్రాంతంలో అత్యధికంగా 601 కంటి శిబిరాలను నిర్వహించి, 35,171 కంటి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తిచేసింది. కార్పొరేట్ మరియు ప్రభుత్వ రంగ సంస్థల విశ్వాసమే శంకర్ ఫౌండేషన్ వృద్ధికి ఊతమిస్తోంది. 2025-26 సంవత్సరం శంకర్ ఫౌండేషన్‌కు ఒక విశేషమైన విజయాన్ని అందించింది. ఈ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 35,171 కంటి శస్త్రచికిత్సలు నిర్వహించగా, 2.2 లక్షల మంది ఔట్‌పేషెంట్లకు స్క్రీనింగ్ నిర్వహించింది. ఈ ఘనతతో 1997లో కంటి ఆసుపత్రి స్థాపించినప్పటి నుండి 2026 మార్చి చివరి నాటికి, ఫౌండేషన్ 5,10,246 కంటి శస్త్రచికిత్సలు చేసి ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. వైద్య బృందాల నైపుణ్యం మరియు పట్టుదలను మాత్రమే కాకుండా, భాగస్వాములు మరియు లబ్ధిదారుల నమ్మకం మరియు మద్దతు వల్ల కూడా ఈ విజయాన్ని సాధించగలిగింది. అంధత్వాన్ని నివారించి దృష్టిని పునరుద్ధరించడం ద్వారా జీవితాలను మార్చాలనే లక్ష్యాన్ని సాధించి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంది. ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకుని, శంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ ఎం. రామ్‌దాస్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎ. కృష్ణ కుమార్ మరియు ట్రస్టీలు, వైద్యులు, పారామెడికల్ సిబ్బందిపై ప్రశంసలు కురుస్తున్నాయి. శంకర్ ఫౌండేషన్ విస్తరణ ప్రయత్నాలే లక్ష్యానికి చోదక శక్తిగా నిలుస్తున్నాయి. కార్పొరేట్లు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ఎన్జీఓలు సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తున్న నిరంతర నమ్మకం మరియు మద్దతుతో, మౌలిక సదుపాయాలను బలోపేతం చేసుకుంది.అనేక గ్రామాలలో సమగ్ర ఉచిత కంటి పరీక్షా శిబిరాలను నిర్వహించడం ద్వారా పరిధిని విస్తరించింది. ఈ సంవత్సరంలో, శంకర్ ఫౌండేషన్ ఈ ప్రాంతం అంతటా 601 అవుట్‌రీచ్ కంటి శిబిరాలను నిర్వహించి, 43,930 మంది ఔట్‌పేషెంట్లకు స్క్రీనింగ్ నిర్వహించింది. నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడంలో మా అచంచలమైన నిబద్ధతను ఈ విజయం పునరుద్ఘాటిస్తుంది మరియు వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణను అందించడంలో అంకితభావాన్ని నొక్కి చెబుతుందని ఆసుపత్రి డిప్యూటీ జీఎం (పీఆర్, లైజన్ అండ్ కార్పొరేట్ రిలేషన్స్) కె. బంగారాజు ఒక ప్రకటనలో తెలిపారు.

2025-2026లో పనితీరు ముఖ్యాంశాలు:

– ఆకట్టుకునే సంఖ్యలో కంటి శస్త్రచికిత్సలు 35,171.

– అత్యధిక సంఖ్యలో ఔట్ పేషెంట్లకు స్క్రీనింగ్2,02,499.

అత్యధిక సంఖ్యలో అవుట్‌రీచ్ ఉచిత కంటి శిబిరాలు 601.

– ఉచిత కంటి శిబిరాల ద్వారా మొత్తం ఔట్ పేషెంట్లకు స్క్రీనింగ్ 43,930.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద నిర్వహించిన కంటి శస్త్రచికిత్సలు 19,484. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద శస్త్రచికిత్సలు 659 జరిగాయి. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద, రోగులకు సేవలందించేందుకు బ్లాక్ 'బి'లో ప్రత్యేకంగా ఒక రెటీనా బ్లాక్‌ను నిర్మించడం జరిగింది. ఈ ప్రత్యేక కేంద్రం రెటీనా రుగ్మతలకు సమగ్ర పరిష్కారాలను అందిస్తూ, అవసరమైన వారికి ప్రత్యేకమైన సంరక్షణ మరియు అధునాతన చికిత్సను అందిస్తుంది.

కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ఎన్జీఓలు శంకర్ ఫౌండేషన్‌పై ఉంచిన అచంచలమైన విశ్వాసం నూతన ప్రస్థానానికి మూలస్తంభంగా నిలిచింది..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, డి.ఎం.హెచ్.ఓ.ఎస్, డి.పి.ఎం.ఎస్, డి.బి.సి.ఎస్ అధికారులు మరియు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ల నిరంతర మద్దతు మరియు మార్గదర్శకత్వం కూడా అంతే కీలకమైనవి.

శంకర్ ఫౌండేషన్ యొక్క అన్ని శాఖలు – శ్రీకాకుళం, మద్దిలపాలెం, గాజువాక మరియు మధురవాడ – ఈ సంవత్సరంలో గణనీయమైన పనితీరును కనబరిచాయి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడం మరియు అందరికీ నాణ్యమైన కంటి సంరక్షణను అందించడం అనే తన లక్ష్యంలో శంకర్ ఫౌండేషన్ స్థిరంగా కొనసాగుతుంది.....

కె. బంగరాజు
డిప్యూటీ జనరల్ మేనేజర్
(పీఆర్, లైజన్ అండ్ కార్పొరేట్ రిలేషన్స్)
శంకర్ ఫౌండేషన్, నాయుడుతోట, సింహాచలం విశాఖపట్నం.


# ఫేస్‌యాప్‌తో కూలి పనులు కోల్పోతున్నాం..



**భీమునిపట్నం ఏప్రిల్ 3 నేటి మనదేశమ్ :** ఫేస్ యాప్ తో కూలి పనులు కోల్పో తున్నామని పలువురు ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని రేఖ వాని పాలెం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా ముళ్ళ పొదలు తొలగించే పనులు చేపట్టారు. పని ప్రదేశంలో ఏమేమి సదుపాయాలు ఉన్నవీ, వారి ఇబ్బందులు ఏమిటనేది తెలుసు కునేందుకు సి ఐ టి యు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి శుక్రవారం పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడారు. ముళ్ళ పొదలు తొలగించిన తర్వాత కోనేరు లో మట్టి పనులు చేస్తామని, 60 మంది కూలీలకు గాను 20 మంది పనికి రాగా, 10 మంది ఆబ్సెంట్ అని, ఫేస్ యాప్ అవ్వక ఏకంగా 30 మంది నిరాశతో వెనుదిరిగా రని కూలీలు వివరించారు. ఇదే పంచాయతీ లో వేరే చోట మొన్నటి వరకు పని చేశామని, అక్కడ పని చేసిన కాలానికి ఇప్పటికీ డబ్బులు జమ కాలే దని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి, మార్చి నెలల డబ్బులు రాలేదని కూలీలు చెప్పారు. పని ప్రదేశంలో కనీస సదుపాయాలు లేవని కూలీలు వివరించారు. నీడ కోసం టెంట్లు వేసేవారని, ఇప్పుడు తామే రాట్ల వేసి , తాటి కమ్మలు వేసుకుంటున్నామని, తాగు నీటి సదుపాయం లేదని, గతంలో పని ముట్లు కు డబ్బులు ఇచ్చేవారని, పనిలో భాగంగా దెబ్బలు తగిలితే అయోడిన్, దూది ఇచ్చేవారని ఇప్పుడు అటు వంటి పరిస్తితి లేదని కూలీలు వివరించారు ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు ఉద్దేశ్య పూర్వకంగానే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పి వి జి రామ్ జీ పథకంగా పేరు మార్చి, విధుల్లో భారీ కోత విధించి మొత్తం పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్ర చేస్తుందని విమ ర్శించారుఈ పథకాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలని కూలీలకు పిలుపునిచ్చారు.

# వేపాడ మండలం సింగవరం గ్రామంలో


## ఘనంగా వేమాలమ్మ తీర్థ మహోత్సవం





**వేపాడ, ఏప్రిల్ 03 నేటి మన దేశమ్ :** వేపాడ మండలం లోని సింగవరం గ్రామంలో వేమాలమ్మ తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహోత్సవాల సందర్భంగా గ్రామంలో వివిధ క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. వాలీబాల్ పోటీలు యువతను ఆకట్టుకోగా, కుండల పోటీలు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా ఎడ్ల పరుగు పోటీలు గ్రామస్తులలో ఉత్సా హాన్ని రేకెత్తించాయి. ఈ పోటీల్లో మొత్తం 12 జతల ఎడ్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చాయి. పోటీల్లో విజేతలకు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు దాతలు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.15,000, రెండవ బహుమతిగా రూ.12, 000, మూడవ బహుమతిగా రూ.10,000, నాల్గవ బహుమతిగా రూ.8, 000 చొప్పున అందించారు.అనంతరం రాత్రి 7 గంటలకు నిర్వహించిన "డ్యాన్స్ బేబీ డ్యాన్స్" కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు కుంది. చిన్నారులు, యువతులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. గ్రామ ప్రజలు భారీగా పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

# వేపాడ-వల్లంపూడి జంట గ్రామాల్లో ఘనంగా గుడ్ ఫ్రైడే ర్యాలీ



**వేపాడ, ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** వేపాడ మండలం వేపాడ, వల్లంపూడి జంట గ్రామాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. క్యాథలిక్ చర్చి ఫాదర్ బాలరాజు సారథ్యంలో నిర్వహించిన ప్రార్థనా ర్యాలీ గ్రామమంతా తిరిగి భక్తి శ్రద్ధలతో సాగింది.ఈ ర్యాలీలో యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు నిశ్శబ్దంగా ప్రార్థనలు చేస్తూ, పశ్చాత్తాప భావంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వీలుపర్తి, బల్లంకి, ఎన్‌కేఆర్‌పురం, పెద్ద గుడిపాల, బాణాది, దబ్బరాజుపేట, చామలాపల్లి తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.

# మరో మూడు రోజులు పార్లమెంట్

**16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం**

**మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లులపై చర్చ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03 :** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com